జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో శ్రీకాకుళం గ్రామీణ మండలం తండేవలసలో ఉన్న జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రంలో ఇప్పటివరకు చేపట్టిన పూర్తి స్థాయి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ క్రమంలో శిక్షణా కేంద్రంలోని మైదానం, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, బ్యారెక్స్, మంచి నీటి సరఫరా, మెస్, భోజనశాల, స్నానాల గదులు, విద్యుత్ సదుపాయాలు వంటి అంశాలను పరిశీలించారు. శిక్షణ కేంద్రంలోని మైదానం సహా మౌలిక వసతులు సమగ్రంగా సిద్ధంగా ఉండాలని,అన్ని విభాగాలలో తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు, డీఎస్పీ వివేకానంద, సీఐలు ఇమ్మాన్యుయేల్ రాజు, పైడిపు నాయుడు, అవతారం, కృష్ణమూర్తి, ఆర్ఐలు నర్సింహారావు, శంకర్ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

గొట్టిపల్లిలో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - కొత్తూరు: గొట్టిపల్లిలో శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాదరావు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించచారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్ ఈసీజీ వంటి టెస్టులు చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లోతుగడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోయిలాపు సంజీవరావు, మెట్టూరు బిట్ 3 సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు, మండల ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ, ఇరపాడు గూడ సర్పంచ్ సవర ఫల్గుణరావు, కర్లేమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకట క్రిష్ణ, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ ఎం.పల్లవి, కోఆర్డినేటర్ జై చిరంజీవి, బి.నీలావతి ఎం.హైమావతి, కే ప్రశాంత్, చిన్న, పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి
ఎమ్మెల్యే డాక్టర్ బెందాలం అశోక్

విశాలాంధ్ర -సోంపేట: రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ శాఖ నిర్దేశించిన ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ పేర్కొన్నారు. సోంపేట వ్యవసాయ కార్యాలయం వద్ద శనివారం ధాన్యం కొనుగోలు ఎమ్మెల్యే ప్రారంభించారు. జండా ఊపుతూ ధాన్యం ట్రాక్టర్ ను మిల్లుకు తరలించారు. ఈ సందరరేగా ట్రక్ షీట్ జనరేట్ విషయంలోనూ మిల్లులలో తూకం లోను ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా రైతుకు మేలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ భవాని శంకర్రావు, మండల వ్యవసాయ అధికారి నరసింహమూర్తి, తహసిల్దార్ అప్పలస్వామి, ఎంపీడీవో ఈశ్వరమ్మ, డిప్యూటీ ఎంపీడీవో శాంతకుమారి, ఏఎంసీ చైర్పర్సన్ ప్రతినిధి మద్దిల నాగేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ బిన్నల జగన్నాథం, కోదండరామ ఆలయ ట్రస్ట్ చైర్మన్ బీన ఆనంద్, మండల టిడిపి అధ్యక్షుడు మద్దు కుమార్, పొందూరు రాజు, చిత్రాడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాక బహుమతులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మొదటి మూడు స్థానాల్లో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను, ప్రశంస పత్రాలను కోత మహాలక్ష్మి అప్పన్న మోరియల్ సర్వీసు

ఆర్గనైజేషన్ ప్రతినిధులు శనివారం అందజేశారు. చక్క సమగ్నకు రూ 6000, వంజరాపు మనోజకుమార్‌కు రూ 5000, నక్కల నవదీప్‌కు రూ 4000 నగదు, బాలికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గౌదు షణ్ముఖప్రియకు రూ 5000, గాలి నవ్యశ్రీకి రూ 4000, వాడరేవు తరణికు మారికు రూ 3000లు అందజేశారు. గ్రూపు సబ్జెక్టులలో ఎక్కువ మార్కులు పొందిన వంగ.మనోజకుమార్‌కు రూ 5000, బెండి కామేశ్వరరావుకు రూ 4000, కర్రి యోగా నందనకు రూ 3000 నగదుతో పాటు కోత అబ్బాయి సావిత్రమ్మ స్మారక అవార్డు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కోత చిన్నబాబు, కార్యదర్శి కోత మధుసూదనరావు, ధర్మారావు, వడ్డితాంద్ర, కోటపాడు, దండుగోపాల పురము సర్పంచులు మార్పు అశోక్, ఏ. తిరుపతిరావు, కోత ఇందిర,కోత సతీష్, అప్పలస్వామి, అప్పలరాజు, అందవరపు నాగేశ్వరరావు, వాడరేవు ప్రసాద్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు పిట్ట గంగన్న, ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె. శ్రీనివాసరావు, మురళీధరరాజు, రాము, సూర్యప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

విశాలాంధ్ర-రణస్థలం: మండలంలో బంటుపల్లి పంచాయతీలో శనివారం రైతులకు సబ్సిడీపై ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులను అన్ని విధాలుగా అదుకొంటోందని, ప్రతీ రైతుకు రాయితీపై యూరియాను పంపిణీ చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో లంక ప్రభాకరరావు, బాలి శ్రీనివాసరావు, ఆకుల రవికుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ పుణ్యపు శంకరరావు, హాస్పటల్ డైరెక్టర్ దన్నాన చిరంజీవి, ఎంపీటీసీ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడొద్దు

విశాలాంధ్ర - హిరమండలం: మండల కేంద్రం హిర మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ కే.అప్పలరామ్ ఈగల్ క్లబ్ చైర్మన్, పోలీసు హెడ్ కానిస్టేబుల్ బి.రమణ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వాడకం వల్ల అనర్థాలను వివరించారు. విద్యార్థి దశలో యువత చెడు వ్యసనాలు బారిన పడకుండా ఉంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ కే.అప్పల రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఈగల్ క్లబ్ చైర్మన్ క్లబ్ శ్రీనివాసరావు, హెచ్‌సి రమణ, అధ్యాపకులు బాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ పివో సూరిబాబు పాల్గొన్నారు.

7న ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-పొందూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డులో గల పోలీసు స్టేషన్ సమీపంలో కొత్తగా ఏర్పాటైన డాక్టర్ అన్నెపు శశిధర్ ఆస్పత్రిలో ఈ నెల 7వ తేదీ ఆదివారం ఉదయం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నారు. ఓ.పిని ఉచితంగా చూడడంతో పాటు మందులను ఉచితంగా అందజేస్తారు. వీటితో పాటు రూ 2500 విలువ చేసే ఎముకల సాంద్రత, రూ 700 విలువ చేసే థైరాయిడ్ పరీక్షలను ఉచితంగా చేస్తారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శశిధర్ కోరారు. తన తాత దివంగత కూన జగన్నాథం మాస్టారి సంస్మరణార్థం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్ర గొప్పది
- లయన్ కరణం శోభారాణి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ సమ్మేళనం విద్య వ్యవస్థ మెరుగుపడటానికి ఎంతగానో సహకరిస్తుందని, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య వారధిగా నిలుస్తోందని లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ ఇంటర్నేషనల్ జిల్లా చైర్పర్సన్ హర్షవల్లి అన్నారు. స్థానిక రెల్లవీధి మున్సిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ సాంకేతిక విప్లవముగా మనం భావిస్తున్న మొబైల్ వినియోగం ఎంత ప్రయోజనకరంగా ఉంటుందో చిన్నారుల విషయంలో అంతే హానికరం అన్నారు. విశిష్ట



అతిథిగా పాల్గొన్న లయన్ కరణం హారిక ప్రసాద్ లయన్స్ ఇంటర్నేషనల్ 316ఏ జిల్లా చైర్మన్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ముఖ్యంగా ప్రాథమిక విద్యావ్యవస్థలో చిన్నారులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా తగు శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లవీధి వార్డు ఇన్‌చార్జ్ బర్రి మధు పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రావణి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నిషేధం అమలయ్యేదెక్కడ..?

- జిల్లాలో తగ్గని యాచకులు
- అమలుపై కానరాని చిత్తశుద్ధి
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడం మరొక ప్రధాన కారణం
- జిల్లాలో అమలకు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రయత్నాలు సాగిస్తోంది. అనేక రాయితీలు, ప్రోత్సాహకాలను అందించడమే కాకుండా వృద్ధాప్య పెన్షన్లు, రైతులకు వ్యవసాయ సహకారం, తదితరాలు ఉన్నాయి. పేదరిక నిర్మూలనతోపాటు యాచకులు లేని నవ్యాంధ్ర నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఆదేశాలను కూడా జారీ చేసింది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆదేశాలు సక్రమంగా అమలైనట్లయితే యాచకుల రహిత ఆంధ్ర ప్రదేశ్ సాధ్యమే అయినప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితులు భిన్నంగా ఉండడం కారణంగా ఇవి అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు ప్రజల నుండి పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇందుకు శ్రీకాకుళం జిల్లా ఒక ఉదాహరణగా వీరు పేర్కొంటున్నారు. ప్రభుత్వం యాచక అభివృద్ధిపై నిషేధం విధించినప్పటికీ శ్రీకాకుళం జిల్లాలో నేటికీ ఆ ఆదేశాలు అమలైన దాఖలాలు లేవు. జిల్లాలోని పలు పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లోనూ, ప్రత్యేకించి జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం నగరంలోనూ యాచకులు ప్రతి కూడలి వద్ద, ఆలయాల వద్ద యదేచ్ఛగా కనిపిస్తున్నారు.

- పునరావాస కేంద్రాలు, ప్రత్యామ్నాయ ఉపాధి ఎక్కడ:

యాచక వృత్తిని నిషేధించినప్పటికీ జిల్లాలో ఈ మేరకు పునరావాస కేంద్రాలను గాని ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను గాని ఏర్పాటు చేయకపోవడం యాచక వృత్తి నేటికీ జిల్లాలో కొనసాగుతూ ఉండడానికి ఒక ప్రధాన కారణంగా ప్రజలు పేర్కొంటున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం వరకు యాచకులు అన్నిచోట్ల దర్శనం ఇస్తున్నారు. అధికారి యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో వ్యవహరించి యాచకులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే ప్రాథమిక దశలో యాచక వృత్తిని నిరోధించే అవకాశాలు ఉన్నప్పటికీ ఆ దిశగా ప్రయత్నాలు జరిగిన దాఖలాలు లేవనేది కొందరి వాదనగా ఉంది. ఇది



ఖర్చుతో కూడిన వ్యవహారం అయినందువల్ల ఈ మేరకు నిధులు విడుదల అయ్యాయా, లేదా అనే ప్రశ్న ప్రజల్లో ఉంది. మరోవైపు యాచకుల పిల్లలకు అవసరమైన విద్య, యాచకులకు ఉపాధి అవకాశాలను, తాత్కాలిక నివాస యోగ్యతను కల్పించినట్లయితే ప్రభుత్వ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు చేయడం పెద్ద సమస్య కాదు. ఒకవైపు ప్రభుత్వ ఆదేశాలు అమలవడంతోపాటు యాచకులు, వారి పిల్లల జీవన ప్రమాణాలు మెరుగుపడి సాధారణ జనజీవన స్రవంతిలో వారు ఒక భాగంగా మారుతారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యాచకులకు పునరావాస కేంద్రాలకు తరలించడంతోపాటు వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. యాచుకుల నిర్మూలనకు ప్రకటనకే పరిమితం కాకుండా వాటి అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు.

కవి కేసరి పురస్కార గ్రహీత మొర్రి గోపి

విశాలాంధ్ర-కవిటి: హరివిల్లు లఘు కవితప్రక్రియలో 1500 కవితలు పూర్తి చేసుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేటలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కవిటి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మొర్రి గోపి భద్రాద్రి సాహితి వేదిక తెలంగాణ వారి ద్వారా "హరివిల్లు కవి కేసరి" పురస్కారం అందుకున్నారు. అలతి పదాలతో అదుతేమైన భావాలు పలికించిన మొర్రి గోపిని అభినందిస్తూ భద్రాద్రి సాహితి వేదిక అధ్యక్షులు సీర హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి చిట్టి మధు, వ్యవస్థాపక అధ్యక్షులు మోహనరావు, హరివిల్లు రూపకర్త మామిడి రమేష్ ఈ పురస్కారం ఆన్లైన్ ద్వారా అందించారు. చిన్న చిన్న పదాలు చక్కని భావాలుతో సుమారు 6 సంవత్సరాలుగా ఈ ప్రక్రియలో కవితలు రాస్తూ 1500 కవితలు పూర్తి చేసుకుని కవి కేసరి పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు మొర్రి గోపిని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

ప్రధానోపాధ్యాయులు చిత్రి ఈశ్వరరావు, సమగ్ర శిక్ష ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ కింజరాపు రామకృష్ణ, కవిటి పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఉషోదయ యువజన సంఘ అధ్యక్షులు ఆరంగి కృష్ణారావు, ఉషోదయ పూర్వపు అధ్యక్షులు అరంగి మధు, బెందాళం రమేష్, పాండవ చంద్రశేఖర్, పొల్లాయి లక్ష్మణ మూర్తి, తమరాల జయరాం కవిటి మండల ఉపాధ్యాయులు కొత్తపల్లి రంగారావు, శ్రీరామ్ మూర్తి, బల్ల ధర్మారావు, సవల్ల రాజబాబు, బల్లెడ లక్ష్మణమూర్తి, గేదెల జానకిరావు, నర్తు సోమేశ్వర రావు, హిమకుమార్, ఆనింగి విజయ, భావన శ్రీమణి, ఆనంగి నాగేశ్వరరావు, అప్పలరాజు, సింహాచలం అభినందించారు.

రబీలో ఆరుతడి పంటలు మాత్రమే వేయాలి: మంత్రి అచ్చెన్న

విశాలాంధ్ర - శ్రీకాకుళం: రబీలో వరి పంట తప్ప వేరుశనగ, ఇతర పంటలను రైతులు వేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రైతులను కోరారు. జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని రైతులను కోరారు. 3 నెలలకు ఒకసారి ఇరిగేషన్ బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించి శాసన సభ్యులను ఆహ్వానించి సంబంధిత అధికారులను పిలవాలన్నారు. సమావేశాలను ఏర్పాటు చేస్తే సమస్యలు గుర్తించి సమస్యలు పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. శివారు ప్రాంతాలకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను నీటి సంఘాల చైర్మన్లు కోరారు. హిరమండలం రిజర్వాయర్ లో అందుబాటులో ఉన్న నీటి వివరాలను ఎస్ఈ వివరించగా ట్యాంకులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. తోటపల్లి లైనింగ్ పనులు, ఆఫ్షోర్, మహేంద్రతనయ, వంశధార రెండవ దశ పనులను గుర్తించి ప్రతిపాదనలు అందజేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేస్తే సమస్యలు ఉంటే పరిష్కారం చేయవచ్చన్నారు. హైలెవల్ కెనాకు సంబంధించి వివరాలను శాసన సభ్యులు కూన రవి కుమార్ అడుగగా హైలెవల్ కెనాకు సంబంధించి భూ సేకరణ పూర్తి అయిందని నష్ట పరిహారం ఇవ్వాల్సి ఉందన్నారు. నారాయణపురం ఆనకట్ట కు ఫీల్డ్ ఛానల్స్ వద్ద షట్టర్లు లేవని శాసన సభ్యులు కూన రవి కుమార్ చెప్పగా షట్టర్లు ఉంటే శివారు భూములకు సాగునీరు వెలుతుందని, షట్టర్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం కావాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు కూన రవి కుమార్, పలాస శాసన సభ్యులు గౌతు శిరీష, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, వంశధార ప్రాజెక్టు చైర్మన్ ఎ.రవీంద్ర బాబు, నారాయణపురం ప్రాజెక్టు చైర్మన్ సనపల డిల్లీరావు, ఆర్డీఓలు కె.సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, వంశధార డిప్యూటీ కలెక్టర్ జి.జయదేవి, ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్, ఈఈలు, నీటి సంఘాల చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

విశాలాంధ్ర-టెక్కలి: రక్తదానముతో ప్రమాదాలలో ఉన్న ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఏబీవీపీ యూత్ లీడర్ కొన్ని మురళి జన్మదిన సందర్భంగా విశ్వ జ్యోతి కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ

కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి వారి శుభకార్యాలలో ఇలాంటి శిబిరాలు మరెన్నో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ చేసిన తమ రక్తాన్ని ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతుందని, రోడ్డున పడాల్సిన కుటుంబాల కళ్ళల్లో ఆనందం నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మండలం అధ్యక్షులు, కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ, రాష్ట్ర బిజెపి కిషన్ మోర్చా స్టేట్ సెక్రెటరీ అన్నెపు ఉమామహేశ్వరరావు, జిల్లా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరీ నరేంద్ర, విశ్వ జ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల, డాక్టర్ సునీత, ఏబీవీపీ మదన్, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో చేతివాటం : ప్రతి పనికి రేటు
- నన్నెవరూ ఏం చేయలేరు...

విశాలాంధ్ర-నందిగాం: అక్రమాలు అవినీతి చేసేందుకు ఏ పనైనా ఆయనకు ఇట్టే వసూలు చేయడం వెన్నతో పెట్టిన విద్య ఈయన వసూళ్లకు స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. మండలానికి చెందిన ఓ విఆర్ఓ తనను ఎవరూ ఏం చేయలేరని ప్రతిదానికి రేటు కట్టి ముక్కు పిండి వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో జగనన్న కాలనీ మంజూరు విషయంలో ఈ వీఆర్వో చేతివాటం ప్రదర్శించారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఇల్లు లేని లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు సమయంలో పొజిషన్ సర్టిఫికెట్ కావలసి రావడంతో ఈ వీఆర్వో పంట పండుతుంది. చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ వద్ద కూడా ఇంటిపై లోను పెట్టుకోవడం కోసం పొజిషన్ సర్టిపెట్టుకొని వెళితే కొంత నగదును ఇచ్చామని బాధితులు చెప్పుకొచ్చారు. ఇప్పటికీ పొజిషన్ సర్టిఫికెట్ రాకపోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఈ మధ్యకాలంలో కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో జరిగిన ఘటనలో మృతి చెందిన ఓ బాధిత కుటుంబం నుంచి కొంత నగదును ఇస్తే గాని సంతకం చేయనని చెప్పడంతో ఆ బాధిత కుటుంబం నగదును ఇచ్చి సర్టిఫికెట్‌ను పొందారు. ఇదిలా ఉండగా విశాలాంధ్రలో ఈ అవినీతికి పాల్పడ్డ వ్యక్తి పై వార్త పడిన వెంటనే బాధితు కుటుంబాన్ని ఆశ్రయించి ఎమ్మార్వో దగ్గరకు మీరు వచ్చేటప్పుడు లంచం మా వీఆర్వో తీసుకున్నారా అని మీకు అడిగితే ఎటువంటి డబ్బులు కూడా మేము ఇవ్వలేదని చెప్పండి అని బాధితులకి వి ఆర్ ఓ వేడుకున్నాడు. దీనిపై తహసిల్దార్‌ని వివరణ కోరగా విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించాలని బాధితులు వేడుకుంటున్నారు.

గ్రిక్స్ విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర-కవిటి: మండల స్థాయిలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్లో బి.జి.పుట్టుగ విద్యార్థులు సీనియర్ బాలికల విభాగంలో ప్రథమ స్థానం జూనియర్ బాలుర విభాగంలో ప్రథమ స్థానం జూనియర్ బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో గెలుపొందారు.ఈ సందర్భంగా సోమవారం నుండి జరిగే నియోజకవర్గ



స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల హెచ్ఎం వీరభద్రరావు తెలిపారు.గెలుపొందిన క్రీడాకారులకు పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. రానున్న నియోజకవర్గ జిల్లా స్థాయి పోటీలలో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు గెలువు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు బల్లెడ రమేష్, ఇమ్రాన్ ఖాన్ లకు ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర- నరసన్నపేట: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డా.బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటుందని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం చిత్తూరు జిల్లాలోని కాణిపాకంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి, ఆయన సతీమణి, బగ్గు సుగుణమ్మ పూలమాలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పారశిల్లి పంచాయితీ సర్పంచ్, ప్రతినిధి, డబ్బీరు కిషోర్ చంద్ పట్నాయిక్, పోలాకి టిడిపి నాయకుడు, చిట్టి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పోలాకి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం పోలాకి సచివాలయం ప్రాంగణంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ

సందర్భంగా స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ, లక్ష్మీనారాయణ, ప్రజా ప్రతినిధులు వైసిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ రోణంకి కృష్ణం నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు బైరి భాస్కరరావు, ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు, యం.వెంకటప్పలనాయుడు, పోలాకి యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, వల్లంనాయుడు మాస్టారు అంబేద్కర్ యువజన సంఘ నాయకులు సంఘ అధ్యక్షులు చిన్నప్పన్న, సూరాన కసరయ్య, కె.ఎర్రం నాయుడు, కొంగరావు వైకుంఠరావు, రేగన పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: రాజ్యాంగ రూపకర్త బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవి కుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దని విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సిద్ధాంతాలు ఎల్లప్పుడూ

సమాజాన్ని ముందుకు నడిపించే విధంగా ఉంటాయని తెలిపారు. ఆయన చూపించిన సమానత్వం, న్యాయం, విద్యా సాధికారిక మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు. ఆయ న ఆలోచనలను కార్యరూపంలో పెట్టడమే ఆయనకు మనం అందించే ఘనమైన నివాళి అని స్పష్టం చేశా రు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, జై భీమ్ సం ఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హిందూ సంప్రదాయ పరిరక్షణ బాధ్యత మనందరిదీ

విశాలాంధ్ర-రణస్థలం: హిందూ సంప్రదాయాల పరిరక్షణ మనందరి బాధ్యత ని భవిష్యత్ తరాలకు ఈ సంప్రదాయాలు ఆచారాలను తెలియజేయాల్సిన ఆవశ్యకత కూడా మనందరిపై ఉందని దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ (ఆర్ఎస్ఎస్) భారత్ కుమార్, ఆనందాశ్రమం (గారపేట) శ్రీనివాసానంద సరస్వతి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పిలుపు నిచ్చారు. ఎన్ ఇ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ డైరెక్టర్ ఎన్ తేజ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ ఆవరణలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పంచ పరివర్తన అనే అంశాలపై సుదీరంగా ప్రసంగించారు. కుటుంబంలో అందరూ కలిసి మెలిసి జీవించాలని సూచించారు. వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని, పూర్తిగా స్వదేశీ వస్తువులను వినియోగించాలని, విదేశీ వస్తువుల బహిష్కరణ చేపట్టాలన్నారు. హిందువుల్లో కుల మతాల తారతమ్యం లేకుండా అందరూ కలిసి మెలిసి జీవించాలని, కుల మత బేధాలు పాటించకూడదని తెలిపారు. హిందూ సంప్రదాయలు, ఆచారాలు భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన ఆవశ్యకత మనందరిపై ఎంతైనా ఉందన్నారు. హిందూ సంప్రదాయాలు ఆచారాలు హిందువులు తప్పకుండా పాటించాలని నొక్కి వక్కాణించారు. ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందరరేగా దేశంలో లక్ష ప్రాంతాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, హిందువులను చైతన్య పరుస్తూ మేల్కొల్పడమే ఈ సమ్మేళన ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ప్రముఖ హిందూ బంధువులు పిషిణి జగన్నాథం నాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, డీజీఎం ఆనందరావు, రౌతు శ్రీనివాసరావు, జీరు గురునాయుడు, ఆకుల రవికుమార్, బాదా ఆనందరావు, అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

మొంథా తుఫాన్ బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: ఇటీవల వచ్చిన ముంథా తుఫాన్ వలన నష్టపోయిన మత్స్యకార గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం జిల్లా సివిల్ సప్లయి అధికారి సూర్యప్రకాశ్ డోకులపాడు, గుణుపల్లి గ్రామాల్లో మత్స్యకారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మత్స్యకారులు

ప్రభుత్వం అందించిన బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఎస్‌డిటి రమణ, బైపల్లి డీలర్ కోనేరు కామేశ్వరరావు, కంది దుర్గారావులు పాల్గొన్నారు.

సీఎంచంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన టీడీపీ జిల్లా అధ్యక్షులు కలమట

కలమాట తో సీఎం బాబు ఏం మాట్లాడి ఉంటారు

విశాలాంధ్ర- కొత్తూరు: మేఘా పేరెంట్స్ డే కార్యక్రమం లో పాల్గొనడానికి భామిని పర్యటన కు విచ్చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ని హెలిపాడ్ వద్ద మర్యాద పూర్వకంగా మాజీ ఏ మ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షులు కలమట వెంకటరమణ కలిసి స్వాగతం పలికారు పై ఫోటో బాగా గమనిస్తే వెంకటరమణ బుజం పై టీడీపీ అధినేత బాబు చెయ్యేసి ఏదో చెప్తున్నట్టుంది? మీకు మంచి రాజకీయ భవిష్యత్ ఉందాని బాబు భరోసా ఇచ్చారా? లేక ప్రస్తుతం తనకున్న జిల్లా టీడీపీ అధ్యక్ష పదవీ కొనసాగడం పై తన ఇష్ట అయిష్ట లు ను అధినేత బాబు కు కలమట ఏమైనా చెప్పుంటారా..? బాబు ఏమన్నారో కలమట చెప్తే గాని మనకు తెలియదు మరి...

వంశదార నీరును ఇచ్చాపురం వరకు పొడిగించాలి

విశాలాంధ్ర -మందస: వంశధార నీరును ఇచ్చాపురం వరకు పొడిగించాలని వంశధార సాగునీరు సాధన కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండలం హరిపురం మార్పు గ్రంధాలయంలోవంశధార సాగునీరు సాధన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందతరేగా పలువురు మాట్లాడుతూ గ్రామాలలో విస్త ృతంగా ప్రచార కార్యక్రమాలు చేయాలని అన్నారు.వంశధార నుండి ఇచ్చాపురం వరకు పొడిగించాలని ప్రజా ప్రతినిధులు ద ృష్టికి తీసుకెళ్లిన కార్యరూపం దాల్చలేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వరి కోతలు నూర్పులు తర్వాత రైతులతో సమావేశాలు,సభలు నిర్వహించాలని అన్నారు.

ఈ సమావేశంలో వంశధార సాగునీరు సాధన కమిటీ అధ్యక్షులు మార్పు మన్మధరావు, ఉపాధ్యక్షులు ధర్మార్పు వెంకటరావు, కొర్ల హేమారావ్ చౌదరి, మజ్జి బాబురావు , వాయలపల్లి మాధవరావు, కొవ్వూరు దశరధి, పెద్దింటి శశిధర వర్మ, కొర్నాన గంగాధరరావు, చౌదరి మురళీకృష్ణ చప్ప జీవన రావు, దేవాడ నారాయణ రావు జయ రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల ఆర్థికాభివృద్ధిపై పంచాయతీ రాజ్ కమిషనర్ కు వినతి

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు నిధుల లేమితో అవస్థలు పడుతున్ననేపథ్యంలో ఆర్థికాభివృద్ధి కి సహకరించాలని సర్పంచుల సంఘం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజకు విజ్ఞప్తి చేశా రు అని వైకుంఠపురం సర్పంచ్ బివిఎస్ నాయుడు తెలిపారు. శుక్రవారం అమరావతి లోని కమిషనర్ కార్యాలయంలో ఆయనను కలిసి ఈమేరకు వినతి పత్రం అందజేశారు. అధికారులు పంచాయతీల అనుమతి లేకుండానే ఇష్టానుసారం గా గ్రామాల్లో గృహనిర్మాణాలకుఅనుమతులుఇస్తున్నారన్నా రు.ప్రోటోకాల్ఉల్లంఘిస్తున్నారని గ్రామ పంచాయతీల కే గృహ, గృహేతర నిర్మాణాల అనుమతులు మంజూరు చేసే అధికారం ఇవ్వాలన్నారు ఆ వినతిపత్రంలో కోరా రు. పంచాయతీల కు రావాల్సిన బకాయిలు వెంటనే ఇప్పించాలని కోరారు. అలాగే రిజిస్ట్రేషన్ లకు సంబం ధించిన స్టాంపు డ్యూటీ వందల కోట్ల రూపాయలు పంచాయతీలకు రావాల్సి ఉందన్నారు. 15వ ఫైనాన్స్ నిధులు కూడా వెంటనే విడుదల చేయించాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పంచాయతీ రాజ్ కమిషనర్ అతి త్వరలో నిధులు విడుదల చేయిస్తాన ని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ వివరించారు.

ఎంపీ మోడల్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -నంతబొమ్మాళి: నంతబొమ్మాళి మండల కేంద్రంలో గల ప్రభుత్వ మండల పరిషత్ మోడల్ పాఠశాలను, గార మండలం వమరవెల్లి డైట్ సెంటర్ కు చెందిన అధ్యాపకులు రమణమూర్తి శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అకడమిక్ రికార్డులను పరిశీలించారు ఎస్సెస్మెంట్ బుక్స్ ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్స్ పరిశీలించారు. ఇప్పటివరకు బోధించిన పాఠ్యాంశాలపై విద్యార్థులకు ప్రశ్నించి సామర్థ్యాలను తెలుసుకున్నారు. పాఠశాలలో కొనసాగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పై అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి సంత ృప్తి వ్యక్తం చేశారు.

అసమానతలు లేని రాజ్యం కావాలి..!

ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ..!

విశాలాంధ్ర-పలాస: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్థంతి సందతరేగా ఆ మహనీయునికి ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు గారు పలాస లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల సాధికారత, పేద, బడుగు వర్గాల శ్రేయస్సు కోసం ఆయన జీవితాంతం క ృషిచేస్తూ స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాటు ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,పట్టణ టీడీపీ కార్యదర్శి సప్ప నవీన్,పట్టణ కూటమి నాయకులు లొడగల కామేష్, రవిశంకర్ గుప్తా,మల్లేష్ గౌడ్, చిన్ని, డొక్కరి శంకర్, సవర రాంబాబు, నాని, రామక్రిష?,కొరికాన శంకర్, గురిటి సూర్యనారాయణ తుతదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ టీడీపీ కార్యకర్త గా సాకేటి

విశాలాంధ్ర -సీతంపేట /కొత్తూరు: టీడీపీ పార్టీ లో ఉత్తమ కార్యకర్త గా భామిని మండలం బూతుజోల పంచాయతీ సింగిడి గ్రామానికి చెందిన సాకేటి రామారావు ఆ పార్టీ ఎంపిక చేసింది మేఘా పేరెంట్స్ సమావేశం లో పాల్గొన దానికి భామిని విచ్చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రత్యేక వేదిక పై ఉత్తమ టీడీపీ కార్యకర్త. సాకేటి రామారావు ను అభించారు సర్టిఫికెట్, మెమోంటో ను అయన కు అందజేశారు పార్టీ కార్యక్రమాలు ను తుచా తప్పకుండా క్షేత్ర స్థాయి లో తన పరిధిలో అమలు చేసినందుకు సాకేటి కి ఈ సత్కారం దక్కింది పార్టీ వర్గాలు తెలిపాయి టీడీపీ శ్రేణులు ఆయన అభినందనలు తెలిపారు

అనారోగ్యానికి గురైన వ్యక్తులకు పరామర్శలు

విశాలాంధ్ర -సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ ఎం. మరువాడ గ్రామానికి చెందిన చోడిపిల్లి యర్రమ్మ, నకిలి యర్రయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, సంతబొమ్మాళి మండలం మాజీ పిఎసిఎస్ చైర్మన్ కిల్లి జగన్ నాయకులు (గోవిందరావు) సంతబొమ్మాళి మండలం ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు శనివారం ఆ గ్రామం వెళ్లి వారిని పరామర్శించారు. వారి యొక్క క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు ఎంపిటిసి సరాడ రాజారావు, టెక్కలి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు నక్కిట్ల నరేష్, మరువాడ పంచాయతీ వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ గంట ఈశ్వరరావు, జిల్లా మత్స్యకార సంఘం డైరెక్టర్ సూరాడ జోగారావు, వైయస్సార్సీపి కార్యకర్తలు చొక్కరి క ృషా?రావు, మేరుగు పాపారావు, గంట కుమార్, కొవిరి వీరభక్తులు, దానేసు, విశ్వనాధం ఉన్నారు.

జీతం అందజేసిన టీడీపీ అధ్యక్షులు ఢిల్లేశ్వరరావు

విశాలాంధ్ర -హిరమండలం: మండలం లోని ధనుపురం గ్రామంలో ని ఎంపీపీ పాఠశాలలో మండలటీడీపీ అధ్యక్షులు, ధనుపురం గ్రామసర్పంచ్ దారపు.ఢిల్లీశ్వరరావుతన సొంత నిధులతో వాలంటీర్ ను నియమించారు వాలంటీర్ కోప్పల నాగమణి కి మొదటి నెల జీతంగా 3000 వేల రూపాయలు ను శనివారం మండలటీడీపీ అధ్యక్షులు ధనుపురం సర్పంచ్ దారపు ఢిల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ గులివిందల సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు గుంటముక్కల గోపి, సింగుపురం శ్రీదేవి చేతుల మీదుగా ఢిల్లే స్వర్ రావు అందజేశారు.

పెన్షనర్స్ సంఘ అధ్యక్షులు, వూణ్ణ సన్యాసిరావు మృతి

విశాలాంధ్ర -నరసన్నపేట: మండల రిటైర్డ్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు, వూణ్ణ సన్యాశిరావు శనివారం మృతి చెందారు. అనేక దైవ కార్యక్రమాలకు దాన, ధర్మాలు చేయటమే కాకుండా సేవా ధృక్పధంతో ఎన్నో సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న సన్యాశిరావు గత కొన్ని రోజుల నుండి తీవ్ర అనారోగ్యం బారినపడ్డారు. అన్నపూర్ణ శాశ్వత అన్నదానం ట్రస్ట్ చైర్మన్గా, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయం ట్రస్ట్ చైర్మన్గా సేవలందించిన సన్యాశిరావు, పట్టణంలో మంచిపేరు, గుర్తింపు సంపాదించారు. వూణ్ణ సన్యాసిరావు మృతి పట్ల కళింగ వైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్, జామి వెంకటరావు, పట్టణ కళింగ వైశ్య సంఘం ప్రతినిధులు, తంగుడు జోగారావు, కె.సిహెచ్.బి.గుప్తా, వూణ్ణ వేంకటేశ్వరరావు, పొట్నూరు సాయిప్రసాద్, బోయిన సతీష్, పొట్నూరు పృధ్వీ, కోరాడ రామచంద్రరావు, బోయిన ఆనందరావు సంతాపం తెలియచేశారు.

ఉద్యమ సూరీడు హస్తమించిన రోజు

ఎస్సై రవివర్మ

విశాలాంధ్ర -కవిటి: పీడిత ప్రజల హక్కుల ఉద్యమ సూరీడు అస్తమించిన రోజని కవిటి పోలీస్ స్టేషన్ ఎస్సై రవి వర్మ అన్నారు. ఈ మేరకు శనివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బొరివంక గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి-2 సనపల రామకృష్ణ మాట్లాడుతూ డా.బాబాసాహేబ్ అంబేద్కర్ ప్రపంచంలోని పీడిత ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన పోరాట యోదుడని అన్నారు. ప్రధానోపాధ్యాయులు బల్లెడ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ భారత దేశం వేల ఎండ్లుగా కోనసాగుతున అనాగరిక వ్యవస్థపై అంతర్జాతీయ వేదికలపై గళమెత్తిన మేధావి,కులం,మతం పేరుతో మనువాదులు ఈ దేశ మూల నివాసులపై సాగించిన అరాచాకాలు,అణచివేతలపై తిరుగుబాటు చేసిన ఉద్యమ ధీరుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కవిటి మండలం దళిత సంఘం అధ్యక్షులు మద్దిలి కేశవరావు,వీఆర్వో గుర్రాల దివాకర్,ఉద్దానం యూత్ క్లబ్ అధ్యక్షులు లొట్ల దీనబందు,దళిత సంఘ నాయకులు బలగ నారాయణ మూర్తి,బలగ ధర్మారావు,బలగ డొంబూరు తదితరులు పాల్గొన్నారు.

చివర శ్వాస వరకు పోరాడన మహనీయులు బిఆర్ అంబేద్కర్

బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ

విశాలాంధ్ర -టెక్కలి: బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం చివర శ్వాస వరకు పోరాడిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందతరేగా మండలంలోని స్థానిక అంబేద్కర్ కూడలి సమీపంలో ఉన్న విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందతరేగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు నిజంగా ఎన్నటికీ మరువలేనివని, సామాజిక న్యాయం కోసం పోరాడుతూ దళితులకు, మహిళలకు మరియు కార్మికులకు హక్కులను కల్పించే వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మీనా కుమార్, జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్ రావు, బాబురావు, నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

డా. బి. ఆర్. అంబేద్కర్ త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర -మందస: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని ఆయన త్యాగాలు ప్రజల హ ృదయాల్లో నిలిచాయని దళిత సంఘాల నాయకులు పలువురు మాట్లాడుతూ అన్నారు మందస మండలం మందస కొత్తపల్లి సోండిపూడి వరదరాజపురం సిరిపురం హరిపురం వీర గున్నమ్మ పురం లోహరి బంధ తదితర గ్రామాల్లో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభలు జరిగాయి ఈ సందతరేగా అంబేద్కర్ శిలా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మోహనరావు ఎస్ కాళిదాసు పి శ్రీనివాసరావు పి వసంతరావు వై తులసీదాస్ చెరుకుపల్లి లక్ష్మణరావు నగిరి కరువులు ధనరాజ్ శేఖర్ జి బీమారావు ఎస్ కరుణాకర రావు కార్మిక సంఘాల నాయకులు వివి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పనితీరును మెరుగుపరచాలి

రాష్ట్ర గిరిజన విద్య సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కమల

విశాలాంధ్ర -మందస: పాఠశాల పనితీరును మెరుగుపరచాలని బుడంబో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామును రాష్ట్ర గిరిజన విద్య సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కమల ఆదేశించారు. శనివారం మందస మండలంలో పర్యటించి బుడంబో గ్రామంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో బాలికలకు అమలు చేస్తున్న మెనూ పై ఆరా తీశారు. గిరిజన బాలికలకు కల్పిస్తున్న సౌకర్యాలపై బాలికలను అడిగి తెలుసుకున్నారు.ఆశ్రమ పాఠశాలలో తయారైన ఆహార పదార్థాలను పిల్లలకు పెడుతున్న భోజనాలను పరిశీలించారు. 10వ తరగతి చదువుతున్న బాలికల విద్యా ప్రగతిపై సమీక్ష జరిపారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠాలపై ప్రశ్నలు వేసి విద్యార్థుల నుంచి సమాధానాలను రాబట్టారు. పాఠశాలలో అమలు జరుగుతున్న మెను నిబంధన ప్రకారం బాలికలకు అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏటిడబ్ల్యూఓ ఎం మల్లికార్జునరావు పాల్గొన్నారు.

గులాబీ తో అధినేత బాబు కు స్వాగతం

విశాలాంధ్ర - కొత్తూరు : మేఘా పేరెంట్స్ డే కార్యక్రమం లో పాల్గొనడానికి భామిని విచ్చేసిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, సీఎం నారా చంద్రబాబు నాయుడు కు హెలిపాడ్ వద్ద ఆ పార్టీ పాలకొండ నియోజకవర్గం ఇంచార్జి పడాల భూదేవి వినూత్నగా స్వాగతం తమ అధినేత బాబు కు బొకే కు బదులుగా ఒక గులాబీ పుష్పాన్నిచ్చి స్వాగతించారు బాబు కూడా ఆ పుష్పాన్ని పట్టు కొని భూదేవి మేడం తో ఏదో

అంబేద్కర్ సూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, ఇటీవల భారత రాజ్యాంగం అమలుకు బదులు రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందతరేగా శనివారం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి డాక్టర్ అప్పలరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందతరేగా డాక్టర్ అప్పలరాజు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప దార్శ నికుడని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అందాయన్నారు. అంటరానితనం, కుల వివక్ష రూపుమాపడానికి అనేక పోరాటాలు చేయడమే కాకుండా వెనుకబడిన వర్గాల వారికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన విషయాన్ని డాక్టర్ అప్పలరాజు గుర్తు చేశారు. మద్యం, ఇసుక మాఫియా, భూ కబ్జాలు, దౌర్జన్యాలు, దాడులు, హత్యలు ఇలా ఎన్నో దారుణాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాక్ స్వాతంత్ర్యాన్ని హరిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో తప్పుగా బుద్ధి చెబుతారని డాక్టర్ అప్పలరాజు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రజా పోరాటానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్,

వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, వైయస్ఆర్సీపీ పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాస్, సవర సోమేశ్, పిచ్చుకల అజయ్,పలాస మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వర రావు, వైఎస్ఆర్సిపి నేతలు మార్పు యుగంధర్, శ్రీహరి, వెంకటరమణ, గౌరీ త్యాడి తదితరులు పాల్గొన్నారు.

బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- ఎంపీడీవో ఎల్. త్రినాథ్, తహసిల్దార్ మురళీమోహన రావు బెహరా, ఎస్సై రవివర్మ

విశాలాంధ్ర -కవిటి: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ఎంపీడీవో ఎల్. త్రినాథ్,తహసిల్దార్ బెహరా మురళీమోహనరావు, ఎస్సై రవివర్మ అన్నారు.ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కవిటిలో వారు, దళిత నాయకులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందతరేగా ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, స్థానిక పెద్దలు,దళిత సంఘం నాయకులు మొగలిపురి నాగేశ్వరావు,గువ్వాడ వెంకటరావు,పందిరిలోకేష్,పందిరి హిమావతి, వంకిలి కేశవరావు,పి.కుమార్,డి.ధర్మారావు, పి.మన్మధరావు,పి.కేశవరావు,పి.గోపాలరావు,జె.రాజ రావణ్,కె.రవికుమార్, బి.తులసిరావు, బి.నందేశ్, ఎస్.జీవన్,ఎస్.నారాయణ బి.రామ క ృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జిపుట్టుగలో

కవిటి మండలం బెజ్జిపుట్టుగ గ్రామ సచివాలయం ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ నారాయణస్వామి,మండల తెదేపా అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పొందల క ృషా?రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందతరేగా ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పి రాంబాబు,బి మోహనరావు,గుర్రాల తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

కవిటి లోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందతరేగా అంబేద్కర్ చిత్రపటం వద్ద ప్రిన్సిపల్ బిందు మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పి వై జి పుట్టుగలో

మండలంలోని పి వై జి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి గ్రామస్తులు విద్యార్థులతో కలిసి దేవదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోషి, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కాపాడుకుందాం

విశాలాంధ్ర -టెక్కలి: సాంఘిక అసమానతల పై అలుపెరగని పోరాటయోధుడు, నవభారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రి, కార్మిక హక్కుల ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభ టెక్కలి ఆది ఆంధ్ర వీధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందతరేగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజ్యాంగాన్ని కాపాడుకొందాం, మతోన్మాధం ను వ్యతిరేకిద్దాం, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నంబూరు షణ్ముఖరావు, కొల్లి ఎల్లయ్య, ఉర్జాన దుర్గాప్రసాద్, గ్రామ పెద్దలు యాగాటి శివరావు, యర్ర వెంకట్రావు, పినిమింటి రామారావు, దాసరి వైకుంఠ రావు, దండాసి ఈశ్వరరావు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బోరుభద్రలో



విశాలాంధ్ర -సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలో బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం 69వ వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక దళిత సంఘం నాయకులు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో విగ్రహానికి శుద్ధిచేసి, పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు, దళిత సంఘం నాయకులు బుసకల సీతారాం, అంబేద్కర్ యూత్ నాయకులు చింతాడ రేవంత్, చింతాడ దామోదర్, చింతాడ శ్రీనివాస్, చింతాడ హరి, బుసకల సూర్యం, బుసకల శేఖర్, ఈశ్వరరావు ఆటో యూనియన్ నాయకులు బాబురావు, సురేష్, దళిత సంఘం నాయకులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్ధంతి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర -రణస్థలం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం క్యాంప్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ యువత రాజ్యాం గ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పిసిని జగన్నాధం నాయుడు, బాలి శ్రీనివాసరావు, బాలి రామునాయుడు, పల్లిశెట్టి సూర్యనారాయణ, దన్నాన స్వామినాయుడు, వెలిచేటి రామకృష్ణ, గోపిన కృష్ణారావు,లోచర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాబాసాహెబ్

బి.ఆర్.అంబేద్కర్ సూర్తి కొనసాగించాలి

విశాలాంధ్ర -హిరమండలం: భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందతరేగా శనివారం హిర మండలం లోని న్యూ బ్యారేజ్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి హిరమండలము జడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు.ఎంపీటీసీ తట్ల శంకర్ రావు కొంత మంది యువకులు ఘనంగా నివాళులు అర్పించారు భారతదేశంలో సామాజిక సంస్కరణలకు రూపకల్పన చేసిన మహనీయుడు బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్.ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగానికి రూపకల్పనలో మూల స్తంభంగా నిలిచిన అంబేద్కర్ కి హ ృదయపూర్వకంగా అంజలి ఘటించారు. అణగారిన వర్గాలకు, మహిళలు, కార్మిక వర్గాలకు చట్టబద్ధమైన హక్కులు లభించాయంటే మన రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన అంశాలే కారణమని జడ్పీటీసి బుచ్చిబాబు అన్నారు.

ఆ మహనీయుడి వర్థంతి సందతరేగా ఈ త ˘ ం ˘ ం త ˘ వ్ప ని న రి గా రాజ్యాంగ రచనలో అంబేద్కర్, ఆయన పాటించిన విలువలు గురించి తెలుసుకోవాలని ఆయన అనుసరించిన సూర్తిని కొనసాగించాలని బుచ్చిబాబు తెలియజేశారు.

టెక్కలి టిడిపి పార్టీ కార్యాలయంలో

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక అంబేద్కర్ జంక్షన్ లో మరియు టెక్కలి టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకువెళ్లాలని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ మరియు మండల టిడిపి అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హనుమంతు రామక ృష్ణ, మట్ట సుందరమ్మ అండ్ పురుషోత్తం, మామిడి రాము,కోళ్ల లవకుమార్, మెండ దమయంతి, ఇప్పిలి జగదీష్, బసవల అప్పలస్వామి, రెయ్యి ప్రీతీష్ చంద్ర, దల్లి ప్రసాద్ రెడ్డి,బెహర కాళీ,పేర మురళి,గండి చంద్ర రావు, యాళ్ల మల్లేష్,కిల్లన సునీత,పంగ మన్మద రావు, దారపు రాము, గుజ్జురు సత్యనారాయణ,బంగారు ఆదినారాయణ,గండేటి భీమారావు,దివ్వల భీమశంకర్, వువ్వల ఢిల్లీ,సిగిలిపల్లి సంతు, బొంగు రామక ృష?,నంబలా గోవింరాజులు, ఐతి జానికిరావు, పేర పాల్గుణరావు, వాకాడ రామారావు, గేదిల జగదీష్,



ధవల రాజశేఖర్, తెంబ రామారావు,కొనారి శంకర్, సత్తారు మనోజ్ కుమార్, బొమ్మాళి చంద్రశేఖర్, సీపాన వెంకటరావు,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతరత్న కు నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర -పలాస: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందతరేగా శనివారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్ పర్సన్ బల్ల గిరిబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందతరేగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డా. అంబేద్కర్ అని, 1935 సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. దేశంలో అప్పుడు రోజుకు 18 గంటలు ఉన్న పని గంటలను 8 గంటలకు తగ్గించిన మహానుభావుడని ఈ సందతరేగా గిరిబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు , రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్, మున్సిపల్ ఇంజనీర్లు కిరణ్, శ్రీకర్, మహేష్, అకౌంటెంట్ మోనిష మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-రణస్థలం: మండలం లో కె. జగన్ మోహనరావు, టెక్కలి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, ఇంటర్నల్ స్క్వాడ్ గా ఎరువులు దుకాణాలు శనివారం తనిఖీ నిర్వహించడం జరిగింది. మండల కేంద్రముతో పాటు జెఆర్ పురం, కోష్ట, పంచాయతీ లో ఎరువులు షాపులు తనిఖీ చేశారు. ఓ "ఫామ్ లో ఇన్క్లూడ్ అవ్వని కారణం గా షాప్ స్టాక్ రూ.6,15,00/- కి అమ్మకం ఆపేయాలని ఆదేశించారు. రబీ సీసన్ మొదలైనందున ఎరువులు డిమాండ్ ఎక్కువ గా ఉన్నందున రిజిస్టర్ లు, ఈపాస్ మెషిన్ లో స్టాక్ 0 ఫామ్ లు అన్ని అప్డేట్ గా ఉండాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి డి విజయ్ భాస్కర్ షాప్ యజమానులకు ప్రభుత్వ నియమ నిబంధనలతో ఎరువులు దుకాణాలు పాటించాలని ఆదేశించడం జరిగింది.

అవిశ్రాంతంగా శ్రమిస్తున్న హోంగార్డుల సేవలు కీలకం

- నీతి నిజాయితీ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలి
- ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయద్దు - హెల్త్ ప్రమాద బీమాకు చర్యలు చేపడుతున్నాం
- హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యత
- జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి
- ఘనంగా 63 వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా పోలీసు వ్యవస్థలో హోంగార్డులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని హోమ్ గార్డు సేవలను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కొనియాడారు. శనివారం తండేవలస జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం మైదానంలో నిర్వహించిన 63వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో ముందుగా పరేడ్ కమాండర్ హోంగార్డ్ శశి భూషణ్ జిల్లా యస్.పి కి గౌరవ వందన్నాన్ని సమర్పించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైజింగ్ డే పరేడ్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. శాంతి సూచకంగా బెలూన్లు, పావురాలను గాల్లోకి వదిలారు. పరేడ్‌లో 4వ ప్లాటూన్ మొదటి బహుమతి గెలుచుకుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పరేడ్ కమాండర్, ప్లాటూన్ కమాండర్, సిబ్బందికి ఎస్పీ మెడల్స్‌తో సత్కరించారు.ఇటీవల రిటైర్ హోంగార్డు రమణ మూర్తి, నకు జిల్లా వ్యాప్తంగా ఉన్న హోంగార్డు విభాగము వారి ఒక రోజు గౌరవ వేతనం 4.18 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ అందశేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1962 లో ఓ కొద్ది మందితో స్వచ్ఛంద సంస్థగా ఏర్పడిన హోంగార్డ్ ఆర్గనైజేషన్ నేడు జిల్లాలో 699 మంది మహిళా,పురుష హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు అని తెలిపారు.విధి పట్ల నిబద్ధత, సమయపాలన,ధైర్యం ఇవన్నీ హోంగార్డు సిబ్బందిని ప్రత్యేకంగా నిలబెడుతున్న లక్షణాలు అని

తెలిపారు. రథసప్తమి,శ్రీ ముఖలింగం వంటి వేడుకలు,పండుగలు, బందోబస్తు,ఎన్నికలు,ర్యాలీలు,శాంతి భద్రతల పరిరక్షణ వంటి అత్యవసర సమయంలో ముందుండి పనిచేస్తూ, ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.సమాజానికి సేవ చేయాలనే తపనతో, కఠిన పరిస్థితుల్లో కూడా తమ విధులను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణలోనూ, విపత్తుల సమయంలో సహాయక చర్యల్లోనూ, ప్రజలకు చేరువగా ఉండి, జిల్లాలో ఉన్న హోంగార్డులందరూ పోలీస్ సిబ్బంది కంటే తక్కువ ఏమి కాదని విధులు నిర్వర్తించడం గొప్ప విషయం అని తెలిపారు.జిల్లాలో హోం గార్డ్ సిబ్బంది క్రమశిక్షణ, వినయం, కర్తవ్యనిష్ఠ,పోలీసు శాఖ శక్తిని మరింత పెంచుతున్నాయి అని కొనియాడారు.హోం గార్డుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం జీతాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో, హోం గార్డుల వేతనాలను పెంచేందుకు ప్రభుత్వం సానుకూల చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.హోం గార్డులు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని, ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం హెల్త్ ప్రమాద బీమా వంటి సదుపాయాలను అందుబాటులోకి కార్యాచరణ సిద్ధం అయినట్లు తెలిపారు. ప్రతి నెల ఇచ్చే రెండు రోజుల విశ్రాంతి సెలవులకు తోడు, అత్యవసర పరిస్థితుల్లో అదనపు సెలవులు పొందే అవకాశం కూడా కల్పించామని ఎస్పీ వెల్లడించారు.హోం గార్డులకు విధి సంబంధమైన లేదా వ్యక్తిగతంగా ఏదైనా ఇబ్బంది ఉన్నట్లయితే, నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఏడాదిలో మరణించిన నలుగురు, రిటైర్మెంట్ పొందిన ఏడుగురు హోంగార్డులకు వెల్ఫేర్ నుంచి అందవలసిన అన్ని బకాయిలు చెల్లించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డిఎస్పీ సి హెచ్ వివేకానంద, ఏఓ సి హెచ్ గోపినాథ్, సిఐలు ఇమ్మాన్యుల్ రాజు,పైడిపు నాయుడు, ఈశ్వర రావు, అవతారం, సూర్య చంద్ర మౌలి, సన్యాసి నాయుడు, సత్యనారాయణ,ఆర్ఐలు నర్సింగరావు, క్రిష్ణ ప్రసాద్, ఆర్ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలపై లైంగిక దాడులు నివారించాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: రాష్ట్రంలో బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు నివారించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపిడివో రమేష్‌నాయుడు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా మానసిక ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల లెవెల్ శిక్షణ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలపై లైంగిక దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ దాడులు నివారించడం మనందరి బాధ్యతని అన్నారు. అలాగే 1098, పోలీసులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పి.వో పార్వతి, వజ్రపుకొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డేవిడ్ బూన్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

సీఆర్ఎంటీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-కవిటి: విద్యాశాఖలో పని చేస్తున్న సీఆర్ఎంటీల సమస్యలను తక్షణ పరిష్కరించాలని సీఆర్ఎంటీలు ఆందోళన వ్యక్తం చేశారు. మండంలోని

యూనియన్ సభ్యులు బాగ తులసీదాస్ ఆధ్వర్యంలో వారి సంస్యలపై తహసీల్దార్ బెహరా.మురళీమోహనరావు, ఎంఈవో దనుంజయ మజ్జి కి వినతి పత్రం అందించారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ 14 ఏళ్లుగా పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రచారం చేస్తూన్నామని మాకు రావాల్సిన టీఏ,డీఏలతో పాటు ఇతర అలవెన్సు అందించాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ సందరేగా తహసీల్దార్, ఎంఈవో మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఎంటీ సభ్యులు డి.రామకృష్ణ, ఎస్. తనూజలు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ మాణిక్యపురం ఫీడరు నందు ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మాణిక్యపురం నుండి ఒంటూరు వరకు గల వ్యవసాయ కనెక్షన్లు మరియు పిడబ్ల్యూఎస్ సర్వీసులకు విద్యుత్ అంతరాయం కలుగుననీ పలాస విద్యుత్ శాఖ ఈఈ జి యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇటీవల రాష్ట్ర రెడ్డిక సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బెల్లుపడాకు చెందిన కొండా శంకర్ నియమితులు కావడం పట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కేడర్ హర్షం వ్యక్తం చేసింది. శనివారం బెల్లువడాలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పత్రి తవిటయ్య ఆధ్వర్యంలో కొండా శంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బత్తిన క్రిష్ణయ్య, కార్యదర్శి ఎన్. కోటి, పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పూనా సంతోష్, కొరాయి ధర్మ తదితరులు ప్రసంగిస్తూ వ్యక్తిగత ఆర్థిక కుటుంభ పరిస్థితుల కంటే పార్టీ

కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పడిన కష్టానికి శంకర్‌కు మంచి గుర్తింపు లభించిందని అన్నారు. అందరితో కలివిడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ముందుండే శంకర్ రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్‌గా రెడ్డిక కులస్థుల పురోభివృద్ధికి ఆర్థిక పటిష్ఠతలకు తగిన కృషి చేయాలని అన్నారు. సన్మాన గ్రహీత శంకర్ మాట్లాడుతు ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆశయాలకు అనుగుణంగా మున్సిపాలిటీలో పార్టీ పటిష్ఠతకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, నిబద్ధతతో పని చేస్తే తగిన గుర్తింపు తెలుగుదేశం పార్టీ ద్వారా దక్కుతుందనేందుకు తానే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తపురం, బెల్లువడా నీటి సంఘాల అధ్యక్షులు గాలి పాపారావు, కొచ్చెర్ల ధనుంజయ, నాగరాజ్ పాత్రో, తిప్పన భాస్కర్, దద్ద గిరీష్, మాజీ కౌన్సిలర్ బాసి పార్వతీశం, సంతోష్ రథొ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వాలి

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: దేశ రక్షణలో అసువులు బాసిన, విధి నిర్వహణలో గాయపడిన మాజీ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ ఉదారంగా విరాళాలు అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని

శనివారం జిల్లా పరిషత్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముందుగా నిధికి విరాళం అందించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ పౌరులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు ఈ మహత్తర కార్యానికి పెద్ద మనసుతో సహకరించాలని కోరారు. రక్షణకు పాటుపడిన వీరుల పట్ల కృతజ్ఞతగా, వారి కుటుంబాల కోసం విరాళాలు ఇవ్వడం మన సామాజిక బాధ్యత అని ఆయన ఉదౌటించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కూడా పతాక దినోత్సవ నిధికి తమ వంతు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి శైలజ, సిబ్బంది ఈశ్వరరావు, సుధాకర్, ఎన్‌సీసీ అధికారులు, జేఏసీ యూనియన్ సభ్యులు ఎస్.ఎన్. మూర్తి, అమ్మాజీ రావు, సానాపల రామారావు, మల్లేశ్వరరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జాబు మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కవిటి: జాబు మేళాలను నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు శనివారం కవిటిలోని ఎస్విజె మేనేజర్ బివివి ప్రసాదరావు ఆధ్వర్యంలో ఏపీ స్కిల్ డెవలప్మెంటు కార్పొరేషన్ మరియు జిల్లా నైపుణ్య అధికారి యు.సాయి కుమార్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ అశోక్ మాట్లాడుతూ జాబ్ మేళాల్లో ఎంపికైన వారు ఇప్పటికే మంచి స్థితిలో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకుని మిగతా వారు పని చేసి ఆయా కంపెనీలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ జాబ్ మేళాకు వచ్చిన 18 కంపెనీలను సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగులు ఇంగ్లీష్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో 317 మంది హాజరు కాగా 167 మంది ఎంపికైనారు.ఈ కార్యక్రమంలోఆయా కంపెనీల ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి పౌరుడు పాత్ర పోషించాలని సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు చల్లా రామారావు పిలుపునిచ్చారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ "బడుగు, బలహీన, దళిత వర్గాల ఎదుగుదల కోసం అంబేద్కర్ జీవితం అంతా పోరాటం చేశారన్నారు. ఉన్నత చదు వులు అభ్యసించి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని ఆయన చూపిన దారిలో నడిస్తేనే సమానత్వ భారతం సాధ్యం" అన్నారు. కేవలం కోటబొమ్మాళి మాత్రమే కాదు మండలంలోని హరిశ్చంద్ర పురం, పాకివలస, ఊడికల పాడు, దంత, సరియాపల్లి గ్రామాల్లో కూడా స్థానిక దళిత నాయకులు అంబేద్కర్ విగ్ర హాలకు పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు కుర మాన సింహాచలం, అక్కురాడ మాధవరావు, అంజిరాజు, ఉదపురం మోహన్ దాస్, తెంబ

రాములు, సాధన జానకిరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర కళింగ వైశ్య వెలొర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, టిడిపి నాయకులు వెలమల కామేశ్వరరావు, దేవాది సింహాద్రి, వెలమల విజయ లక్ష్మి తదితరులు కూడా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి గౌరవ నివా ళులు అర్పించారు.

నేటి వ్యామోహం భవిష్యత్తులో ప్రమాదం

- కళాశాల ప్రిన్సిపాల్ కె.సింహాచలం నాయుడు

విశాలాంధ్ర-కవిటి: యువత మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తతో ఉండాలని,నేటి వ్యామోహమే భవిష్యత్తుకు ప్రమాదం అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు విద్యార్థులకు హెచ్చరించారు.ఈ మేరకు శనివారం ఈగలు క్లబ్ ఆధ్వర్యంలో కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలు వినియోగం - ప్రమాదం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు.ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ దేశంలో ముఖ్యంగా యువత పెడ ద్రోవ పట్టడానికి మాదకద్రవ్యాలను వినియోగించడం జరుగుతుందని, అదే దేశ భవిష్యత్తుకు ప్రమాదమని తెలిపారు.దొంగతనం, తీవ్రవాదం పెరుగుతున్నాయని, అందులో యువత ఎక్కువగా పాల్గొని నష్టపోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సచివాలయం మహిళ పోలీస్ కె.ప్రియ మాట్లాడుతూ బాలికలు క్రమశిక్షణా యుతంగా చదువుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో పెడదారులు అనుసరించరాదని, అనుసరిస్తేస్తే భవిష్యత్తు అంధకారం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ క్లబ్ కన్వీనర్ బి.శ్రీనుబాబు,కో-కన్వీనర్ జీ.విష్ణుమూర్తి, పి. హరి,కే. ఉగాది నాయుడు, డి. అనసూయ, జె.పాపారావు, కె.కరుణశ్రీ, డి. రమేష్, ఎల్. ఆనంద్, బి.అంజన, జనార్ధన్ రావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో ముగిసిన అంతర వర్సిటీ క్రీడా పోటీలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ) పరిధిలోని శ్రీకాకుళం క్యాంపస్ నిర్వహించిన అంతర వర్సిటీ పోటీలు శనివారంతో ముగిశాయి. ఈ క్యాంపస్లో మూడు రోజుల పాటు వాలీబాల్, చెస్ పోటీలు నిర్వహించారు. వాలీబాల్ బాలికల కేటగిరీలో శ్రీకాకుళం క్యాంపస్ జట్టు ప్రథమ, నూజివీడు జట్టు ద్వితీయ బహుమతులు సాధించారు. వాలీబాల్ బాలురు విభాగంలో నూజివీడు క్యాంపస్ ప్రథమ, శ్రీకాకుళం జట్టు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. చెస్ విభాగంలో బాలురు, బాలికల కేటగిరిలో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అంతర వర్సిటీ పోటీల్లో విజేతలైన ఈ క్రీడాకారులు కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించనున్న సౌత్జోన్ బాలుర వాలీబాల్ పోటీల్లో, అలాగే ఎస్ఆర్ఎం యూనివర్సిటీ (తమిళనాడు)లో నిర్వహించనున్న బాలికల వాలీబాల్ పోటీల్లో

పాల్గొనున్నారు. విజేతలకు క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడి బాలాజీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ డాక్టర్ శివరామకృష్ణ ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, పీడీలు దిలీప్ కుమార్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ

విశాలాంధ్ర-పలాస: వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పిలువు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం, రచ్చబండ ద్వారా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా... శనివారం గాంధీ విగ్రహం వద్ద పలాస నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు బమ్మిడి.సంతోష్ కుమార్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ ఆధ్వర్యంలో ప్రజల నుండి సంతకాలను సేకరించారు. మాజీ మంత్రి, వైస్సార్సీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ అప్పలరాజు పాల్గొని తన నిరసన సంతకాన్ని చేశారు.

జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యునిగా భాస్కరరావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: పౌరసరఫరాల జాతీయ ఆహార భద్రతా చట్టం -2013లో భాగంగా ఎప్పి షాప్ లెవెల్ విజిలెన్స్ కమిటీ సభ్యునిగా రేషన్ డిపో డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎచ్చెర్ల మండలం ముద్దాడ రేషన్ డిపో డీలర్ వడగ భాస్కరరావును నియమిస్తూ. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పండ్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు పారదర్శకత, జవాబుదారీతనంతో పాటు, రేషన్ డిపోల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఈ కమిటీ పనిచేయాలి. తనకు అప్పగించిన బాధ్యతను శక్తివం చనలేకుండా నెరవేరుస్తానని వడగ భాస్కరరావు తెలిపారు. తనను సభ్యునిగా నియమించిన జిల్లా కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపారు.